# విజయం మీది

## వ్యక్తిత్వ వికాస విజయమాల



మోహన్ పబ్లికేషన్స్

# 5. లక్ష్య నిర్ణయం

**"ఒక ప్రత్యేక కార్యసాఫల్యం కొరకు, కావలసిన శక్తి యుక్తులను కలిగి పుట్టడమే గొప్ప సంపద. ఆ గమ్యం చేరుకోవడంలోనే మనిషికి ఆనందం"**

**- ఎమర్సన్**

మీరేమి కోరుకుంటున్నారు? ఏమౌదా మనుకుంటున్నారు? ఏపని చేపడితే మీరు ఇతరుల కన్నా బాగా చేయగలరు? ఏ వృత్తి మీకు వర్తిస్తుంది? ఏ ఉత్తరదాయిత్వం మీ కొరకు ఏదురు చూస్తున్నది? ముందు ఈ విషయాలు తెలుసుకోండి. ఏ పనిలో మీరు మీయొక్క వ్యక్తిత్వాన్ని శక్తియుక్తులను సంపూర్ణంగా వినియోగించగలరు? ఏపనిలో మీమనస్సు బాగా రమిస్తుంది? దేనిద్వారా మీరు మీ వికాసాన్ని చూడటమే కాక సమాజానికి కూడా ఉపకరిస్తారు? ఈ లక్షణాలన్నీ ఉన్నపనే, మీ జీవిత లక్ష్యానికి తోడ్పడుతుందని గ్రహించండి.

లక్ష్యాన్ని నిశ్చయించుకుంటే చాలు. అది మిమ్మల్ని తనవైపు లాక్కోగలుగు తుంది. లక్ష్యంలో ఆశక్తివుంది. మీ మనస్సు మీ లక్ష్యంపైన ఉంటే చాలు మీ పురోగమనం తథ్యం.

లక్ష్యమే మనిషికి ప్రాణం, అదే జీవనం, అక్కడి నుండే మనిషికి ప్రేరణ లభిస్తుంది. కష్టాలను ఎదుర్కొనే సాహసం, బలం కూడా అక్కడి నుండే లభిస్తుంది.

మీ దృష్టి మీ లక్ష్యంపైనే ఉంటుంది. దానిని పొందటంపైనే ఉంటుంది. కనుక మీరు నిరంతరం దానివైపు ప్రయాణిస్తారు. ఇక అప్పుడు మీ జీవితం ఉత్సాహ ఉల్లాసాలతో నిండిపోతుంది. మీరు లక్ష్య ప్రాప్తి యొక్క ఆశలో నిరంతరం ప్రసన్నులై ఉంటారు.

లక్ష్యాన్ని నిర్ణయించే ముందు అది సమాజ సేవాపూరిత మయ్యేదిగా ఉండేటట్లు చూడండి. పరమార్ధ దృష్టితో చేసే కర్మ, కేవలం స్వార్ధదృష్టితో చేసే కర్మకన్నా ఎన్నోరెట్లు అధిక శాంతినిస్తుంది. సేవాక్షేత్రం అత్యంత విశాలం, దానిలో సంకీర్ణతలేదు. దానికి అంతంలేదు. అది ఒక ఆదర్శం. దాని ప్రాప్తి కోసం మీజీవితాలు ఉత్సాహంతో నిండిఉండాలి. అన్నీ మరిచి సేవలో రమించే వాడే సదాసుఖి.

# 9. దృఢ సంకల్పం

విజయానికి మూలం దృఢ సంకల్పం. అన్ని గుణాలు ఒకవైపు, దృఢ సంకల్పం ఒక్కటీ ఇంకొక వైపు. దృఢ సంకల్పం కలిగిన వ్యక్తికి జీవితంలో ఎప్పుడూ, ఏ క్షేత్రంలోనూ అపజయం లేదు.

"స్వెట్ మార్టెన్" ఇలా వ్రాస్తారు.

**"ఏ నవయువకులైతే జీవితంలో తమకు ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకోదలచి శీలవంతులు  కాదలచుకున్నారో, తమలోని పౌరుషాన్నంతా పాచికలో పెట్టి జీవిత జూదం ఆడటానికి నిశ్చయించుకున్నారో వారికి యశస్సు, కీర్తి, ధనమూ లభించకున్నా వారుమాత్రం అపజయంపాలు కారు."**

సంకల్పంలో చాలా బలం ఉంది. ఎటొచ్చీ ఆ విచారధారను కార్యరూపం లోకి మలచినప్పుడే అది ప్రకటమౌతుంది. కానీ ఆలోచించడంవేరు, ఆలోచనను కార్యరూపంలోకి తీసుకురావడం వేరు. కనుక మీ దృఢ సంకల్పమే మీకు అక్షయ శక్తినిస్తుంది.

మనిషిలో సుగుణాలున్నాయి, దుర్గుణాలూ ఉన్నాయి, బలమున్నది, బలహీనత కూడా ఉంది. దృఢత్వం ఉంది. పిరికితనం కూడా ఉంది. విశ్వాసం ఉంది. సందేహం కూడాఉంది. కనుక ఉన్నత శీలం కొరకు సద్గుణాలను వికసింప చేద్దాం. ధైర్యం, విశ్వాసం, ఏకాగ్రత, సహిష్ణుత, త్యాగాది గుణాలను మనం ఆదరించినప్పుడే అవి మనలో ప్రవేశిస్తాయి. మనం ధర్మం కొరకు, శీలం కొరకు, ఇతరుల సేవ కొరకు పడే కష్టంలోనే సుఖానుభవం పొందిననాడు సంఘర్షణ యొక్క శక్తి మనలో ఉత్పన్నమౌతుంది. బద్ధకంగా అనిపించిన క్షణంలోనే మనం నడుంకట్టి పనిలోనికి వెళితే మనలో పనిచేయగల శక్తి ఉత్పన్నమౌతుంది. అప్పుడే మనం నిజమైన కర్మవీరులం కాగలం. ఆశ, లోభత్వం, మొదలైనవి మనలో పొడచూపినప్పుడే వాటిని తిరస్కరించాలి. కర్తవ్యం ఆచరించడమే నాధర్మం అని మనస్ఫూర్తిగా అనుకోగలిగిననాడు మనలో దృఢ నిశ్చయం యొక్క శక్తి వికసితమౌతుంది.

# 17. కోరుకున్నదే లభిస్తుంది

నీవే నీకు మిత్రుడివి. నీవే నీకు శత్రువువు కూడా. ఈ ప్రపంచంలో నువ్వు సాధించదలచుకొన్న దాని కొరకు ప్రయత్నిస్తుండగా దానికి అడ్డుపడుతున్నది కూడా నువ్వే. నీ ప్రయత్నానికి సహాయం కూడా నీనుండే లభిస్తుంది. నీవే నీ స్వర్గానికి నరకానికి మార్గదర్శివి. నువ్వు ఏది కోరుకుంటావు అనేది నీ చేతిలో ఉంది. నిర్ణయం నీది. నీవు సర్వస్వతంత్రుడివి.

ఒకవేళ నువ్వు నరకాన్ని, దుఃఖాన్ని, అపజయాన్ని కోరుకున్నావా ఇక ఇతరులకు దోషం అంటగట్టవద్దు. నేను ఇది కోరుకున్నాను అనేది స్మరణలో ఉంచుకో. ఏది కోరుకుంటావో అదే లభిస్తుంది.

ఈ ప్రపంచంలో అడగనిది ఏదీ దొరకదు. కాని కోరికకు వస్తూపలబ్ధికి మధ్య కొన్ని సంవత్సరాల దూరం ఉండవచ్చు. లేక కొన్ని జన్మల తరువాతే లభించవచ్చు. కానీ ఎప్పుడైనా ఏదైనా లభిస్తే తప్పక ఎప్పుడో కోరికలనే బీజాలు నాటాననీ, పంట ఇప్పుడు కోసుకుంటున్నాననీ గ్రహించు. ఎప్పుడు కోరుకున్నావనేది నీకు స్మరణకు రాకపోయినా పంట ఈరోజు అందటమే ఒకప్పుడు బీజం పడిందనటానికి ప్రమాణం. కనుక నీ జీవిత యాత్రను నీవు ఎప్పుడైనా మలుపు త్రిప్పుకోవచ్చు. నీవు వెళుతున్న మార్గం తప్పని నీకు తెలిస్తే, మార్చుకోవటం నీ చేతులలో ఉంది. తప్పక మార్చుకోవాలి కూడా.

ఈ సృష్టిలో సంతోషం నీ కెవ్వడూ అందించడు. నీవు సంతోషంగా ఉండదలిస్తే ఉండటమే. జాగ్రత్తగా వీక్షించు. నిజానికి నీకు ఇప్పటివరకు లభించింది నీ యొక్క అవసరాలకు మించేఉంది. అనాదికాలంనుంచి నీవు కోరింది నీకు లభిస్తూనే వచ్చింది! నీ కొరకే నీ జీవితాన్ని రచించింది. కాని ఇది మనకు సత్యం అనిపించదు. నేను కోరుకోనిది నాకు లభించిందనిపిస్తుంది. దుఃఖం కావాలని, విఫలత కావాలని ఎవడూ కోరుకోడు. కాని ఎంతోమంది దాన్ని పొందుతుండటము చూస్తాము. ఐతే నీ కోరికను మాటలలో పెట్టటంలో పొరపాటు చేసి వుంటావు.

విఫలత కారణంగానే, నువ్వు సఫలతను కోరుకుంటున్నావు. కనుక ఎప్పుడెప్పుడు నువ్వు విజయం కోరుకుంటే అప్పుడప్పుడు విఫలత యొక్క స్మరణ కలుగుతుంది. ఈ విధంగా అపజయం యొక్క ఆలోచనే మనస్సులో బలంగా తయారవుతూ ఉంటుంది. విజయం మార్గంలో కొన్ని మజిలీలెదురౌతాయి. అక్కడ కొంత విశ్రమించి విజయం అనే గమ్యానికి చేరక, ఆ మజిలీనే అపజయంగా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Vijayam+Meedi**

* * *